ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



జగిత్యాల
జిల్లా వార్తలు
5★★
సోమవారం 15 ఏప్రిల్ 2024

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి 8లో..

దేవాలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి 8లో..



వడ్డీ మాఫియా

- జిల్లాలో విచ్చలవిడిగా వ్యాపారం
- రూ. కోట్లలో దందా
- ఉక్కు పాదం మోపుతున్న పోలీసులు
- జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా సోదాలు

జగిత్యాల, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో అక్రమార్కులు నిబంధ నలకు విరుద్ధంగా వడ్డీ వ్యాపారం, చిట్టీలు చేస్తూ అమాయకులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ప్రజల అవస రాలకు ఆసరా చేసుకొని అ ధిక వడ్డీకి అప్పు ఇస్తూ. ఆస్తులు తాకట్టు పెట్టుకుంటున్నారు. చెల్లించని పక్షంలో తాకట్టు పెట్టిన ఆస్తులను జప్తు చేసుకుంటున్నారు. జిల్లాలో వడ్డీ వ్యాపారం మాఫీయాగా మారింది. వడ్డీ వ్యాపారులు పేద, మధ్య తరగతి కుటుంబాలను పట్టి పీడిస్తున్నారు. రెండు రోజులుగా జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వడ్డీ వ్యాపారుల ఇళ్లపై పోలీసులు దాడులు నిర్వహించి పెద్ద ఎత్తున నగదు, బంగారం, వెండి ఆభరణాలు, ప్రామిసరీ కాగితాలు, ఇతర డాక్యూమెంట్లను స్వాధీనం చేసుకున్నారు.

● అడ్డూ అదుపు లేకుండా...

జిల్లాలో వడ్డీ వ్యాపారుల దందాకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. అవసరాలను ఆసరాగా చేసుకొని ఇష్టానుసారం వడ్డీ వసూలు చేస్తూ పేద, మధ్య తరగతి ప్రజల రక్తం తాగుతున్నారు. అసలును మించి వడ్డీ చెల్లించినా..ఇంకా మిగిలే ఉందంటూ అడ్డగోలుగా వసూళ్లు చేస్తున్నారు. ఇటీవల కాలంలో ఇలాంటి ఘటనలు జగిత్యాలతో పాటు కోరుట్ల, మెట్‌పల్లి, రాయికల్, ధర్మపురి తదితర పట్టణాలు, మండల కేంద్రాలలో చోటుచే సుకుంటున్నాయి. ఇన్నాళ్లు పోలీసులు పెద్దగా దృష్టి సారించకపోవడంతో అక్రమార్కులు ఆడింది ఆట పాడింది పాటగా తయారైంది. ప్రస్తుతం పోలీసులు ఉక్కు పాదం మోపుతుండడంతో అక్రమార్కుల్లో దడ పట్టుకుంది.

● అధిక వడ్డీ వసూళ్లు...

జిల్లాలో వ్యాపారులు అధిక వడ్డీలను వసూళ్లు చేస్తున్నారు. రూ. 10 నుంచి రూ. 20 వరకు సైతం వసూలు చేస్తున్నారు. అంటే రూ. లక్ష అ ప్పుగా తీసుకుంటే నెలకు రూ. 10 వేలు వడ్డీ చెల్లించాలి. ఒక నెల చెల్లిం చకపోతే దానికి మళ్లీ వడ్డీ పడుతుంది. మరో నెల దాటితే ఇంటి మీద పడి గొడవ చేయడంతో పాటు దాడులకు తెగబడుతున్నారు. జిల్లాలో అ డ్డూ అదుపులేని వడ్డీ వ్యాపారంతో అప్పు తీసుకున్న వారు భయంతో వ డ్డీల మీద వడ్డీలు చెల్లిస్తూ వీధిన పడుతున్నారు. వడ్డీ వ్యాపారం చేస్తు న్న వ్యాపారులు ఎంతో మంది రూ. కోట్లకు పడగలెత్తుతుండడం గమనా ర్హం. జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి తదితర పట్టణాల్లో పలువురు చిట్టీ వ్యా పారులు గతంలో గుట్టు చప్పుడు కాకుండా ప్రజల సొమ్ముతో పారిపో యిన ఘటనలు సైతం ఉన్నాయి.

● పల్లెలకు విస్తరణ...

పట్టణాల్లోనే కాకుండా వడ్డీ వ్యాపారం గ్రామీణ ప్రాంతాలకు విస్తరిం చింది. జిల్లాలో మున్సిపల్ పట్టణాలతో పాటు మండల కేంద్రాలు, మేజర్ గ్రామ పంచాయతీల్లో సైతం అనుమతి లేకుండా వడ్డీ వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా విరాజిల్లుతోంది. చిరు వ్యాపారుల జీవన విధా నాన్ని సొమ్ము చేసుకునేందుకు వడ్డీ వ్యాపారులు అక్రమ దందాకు పాల్ప డుతున్నారు. ఆటో ఫైనాన్స్‌లు, నెల వారి ఫైనాన్స్‌లు, చిట్టీలు, లక్కీ డ్రాల తో అనేక మంది ప్రజలను నట్టేట ముంచుతున్నారు.

● రూ. కోట్లలో దందా...

జిల్లాలో రకరకాల వడ్డీ వ్యాపారులు లావాదేవీలు సాగిస్తున్నారు. ని బంధనల ప్రకారం చేబదులుగా అప్పు ఇస్తే అనుమతి అవసరం లేదు. వ్యాపారం చేస్తే మాత్రం లైసెన్స్ ఉండాల్సి ఉంటుంది. కానీ జిల్లా వ్యాప్తం గా అప్పులు ఇస్తున్న వ్యాపారులు ఎలాంటి అనుమతులు లేకున్నా వడ్డీ వ్యాపారం చేస్తున్నారని ఆరోపణలున్నాయి. గతంలో ఏడాదికి వడ్డీ, అస లు చొప్పున చెల్లించాలనే నిబంధన ఉండేది. అది కూడా రూ. 2 వడ్డీ అం టే అబ్బో అనుకునే వాళ్లు ఇప్పుడు రూ. 5 నుంచి రూ. 10 వరకు సైతం అవసరాన్ని బట్టి వడ్డీ వసూలు చేస్తున్నారు. కొందరు వడ్డీ వ్యాపారులు ప్రతినిత్యం వసూళ్లు చేస్తుండగా, మరికొందరు వారం వారం, నెలకొమారు ఇలా పలు విధాలుగా వసూళ్లు జరుపుతున్నారు. ఇష్టారా జ్యంగా వడ్డీ వ్యాపారులు చెలరేగిపోతున్నారు. సామాన్యులను నిలువునా ముంచుతున్నారు.

● పోలీసుల సోదాల కలకలం..

జిల్లాలోని ప్రధాన పట్టణాలతో పాటు పలు మండల కేంద్రాలు, గ్రా మాల్లో పోలీసులు పలువురు వడ్డీ వ్యాపారుల ఇళ్లలో సోదాలు నిర్వహిం చారు. దీంతో వడ్డీ వ్యాపారం బాగోతం మరోసారి తెరమీదికి వచ్చింది. జి ల్లాలో అక్రమంగా నిర్వహిస్తున్న చిట్టీలు, వడ్డీ వ్యాపారాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా అమా యక ప్రజలను జలగల్లా పీడిస్తున్న వారి కోరలు పీకుతున్నారు. వడ్డీ వ్యా పారుల ఆగడాలపై వరస ఫిర్యాదులతో తాజాగా జిల్లాలోని పలు చోట్ల పోలీసు అధికారులు వడ్డీ వ్యాపారుల ఇళ్లపై సోదాలు నిర్వహించి కేసులు నమోదు చేశారు.

● జిల్లాలో సుమారు రూ. 31 లక్షల నగదు సీజ్...

ఎలాంటి అనుమతులు లేకుండా ఫైనాన్స్ నిర్వహిస్తున్న ఇళ్లపై జగిత్యా ల జిల్లా పోలీసులు రెండు రోజులుగా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నా రు. సుమారు రూ. 30,82,020 నగదు, రూ.4,45,24,800 విలువ గల 619 ప్రాంసరీ నోట్స్, రూ.1,53,62435 విలువ గల 32 చెక్కులు, రూ. 2,50,000 విలువ గల మారిగేజ్‌డీడ్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీంతో పాటు సుమారు కిలోన్నర బంగారాన్ని పట్టుకున్నారు. దీంతో అక్రమ వ్యాపారులో ఆందోళన చోటుచేసుకుంది.

అనుమతి లేకుండా వ్యాపారం చేస్తే చర్యలు తప్పవు

\- సన్ ప్రీత్ సింగ్, ఎస్పీ



ప్రభుత్వ అనుమతితో చట్టపరమైన నిబంధనలకు లోబడి వడ్డీ వ్యాపా రం చేయాలి. అనుమతి లేకుండా వడ్డీ వ్యాపారం చేయడం, అధిక వడ్డీల తో సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాము. ప్రజలు తమకు ఉన్న అత్యవసర పరిస్థితి, తాత్కాలిక ఇబ్బందుల కోసం అధిక మొత్తంలో, అధిక వడ్డీలకు అప్పులు చేసి ఇ బ్బందులకు గురవుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి వ్యాపా రం చేసిన చర్యలు తప్పవు.

జ్యోతి హైస్కూల్‌లో అంబరాన్నింటిన సంబరాలు

ఘనంగా 2కే24 వార్షికోత్సవం



నృత్య ప్రదర్శనలిస్తున్న విద్యార్థులు

జగిత్యాల, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని జ్యోతి హై స్కూల్ ఐఐ టీ అకాడమీలో ఆదివారం సంబరాలు అంబరాన్ని అంటాయి. ఆదివారం పట్ట ణంలోని పద్మనాయక కల్యాణ మండపంలో ఘనంగా జరిపారు. ఈ కార్యక్ర మాన్ని సిద్దార్థ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ ఫౌండర్ మంజుల రమాదేవీ, పా ఠశాల డైరెక్టర్ బియ్యాల హరి చరణ్, ట్రస్మా అధ్యక్షుడు బోయినపల్లి శ్రీధర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని రాజ్యాంగ నిర్మాత చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్య క్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు ఇచ్చిన పలు నృత్య, నాటిక ప్రదర్శన లు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇతిహాసాల గురించి తెలిపి రామాయణం, ద శావతారం, దేశభక్తిని కలిగించే విధంగా ఆర్మీసాంగ్ పల్లె వాతావరణాన్ని, ప్ర కృతిని రైతుల గొప్పతనాన్ని తెలిపే సాంగ్, అన్ని పండుగల ప్రాముఖ్యత తె లిపే నృత్యం, ప్లాస్టిక్ నిషేదం, రోడ్డు భద్రతా, మొబైల్ వల్ల కలిగే నష్టాల గు రించి తెలిపే నృత్యాల చూపరులను ఆలోచింపజేశాయి. ఈ కార్యక్ర మంలో పాఠశాల డైరెక్టర్లు బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మంజు ల, రమాదేవీ, మౌనిక రావు, రజిత, అజిత, సుమన్ రావు, ఉపాధ్యాయ బృం దం, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా వేంకటేశ్వర స్వామి రథోత్సవం



రథం లాగుతున్న అంజన్న స్వాములు

గొల్లపల్లి, ఏప్రిల్ 14 : గొల్లపల్లి మండలం వెన్గుమట్ల-బొంకూర్ గ్రామాల రె వెన్యూ సరిహద్దులో కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు ఆదివారం స్వామి వారి డోలోత్సవం, రథోత్సవ వేడుకలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యే కించిన రథంపై ప్రతిష్ఠించి అశేష భక్తజన సందోహం మధ్య ఆలయం చు ట్టూ స్వామి వారి రథం లాగుతూ సేవలో తరించారు. భక్తుల వెంకటేశ్వర స్వామి నామస్మరణలతో, భక్తిపాటలతో, సంకీర్తనలతో ఆలయ పరిసర ప్రదేశా లు ప్రతిధ్వనించాయి. అనంతరం గర్భగుడిలోని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. రథోత్సవాన్ని తిలకించేందుకు రెండు గ్రామాల ప్రజ లే కాకుండా చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వ చ్చారు. జాతర ఉత్సవాలను ఆలయ కమిటీ సభ్యులు, తాజామాజీ ప్రజా ప్ర తినిధులు పర్యవేక్షించారు. జాతరలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జ రగకుండా ఎస్సై చిర్ర సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ని ర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ నక్క శంకరయ్య, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు సత్తయ్య, లక్ష్మీరాజేశం, శ్రీధర్, మాజీ వైస్ ఎంపీపీ నారా యణ రెడ్డి, నాయకులు కమలాకర్‌రావు, కాంతారావు, పాల్గొన్నారు.

ధర్మపురి వాసికి తెలుగు సాహితీ వేదిక పురస్కారం

ధర్మపురి, ఏప్రిల్ 14: ధర్మపురి పట్టణానికి చెందిన ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు కటుకం నరేందర్ తెలుగు వెలుగు సాహితీ వేదిక పురస్కా రం అందుకున్నారు. స్థానిక హనుమాన్‌వీధికి చెందిన నరేందర్ మల్యాల మం డలంలోని రాజారం గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తెలుగు పండితులుగా పని చేస్తున్నారు. ఓ అంబేద్కర్ డా మీకు పోటీ ఎవ్వరు అనే పాట రచించి తెలుగు వెలుగు సాహితీ వేదిక పురస్కారానికి ఎంపి కయ్యారు. నరేందర్ గీతాలు, జానపద గీతాలు రచహితగా కళారంగానికి చేస్తున్న సేవ లను గుర్తించి ఆ స్వచ్ఛంద సంస్థ పురస్కారానికి ఎంపిక చేసింది. తెలుగు సారస్వత్ పరిషత్ పక్షాన హైదరాబాద్‌లోని ఆబిడ్స్ బొగులుకుంటలో ఈ పురస్కారం ఆయనకు అందించారు.

ఈ సందర్భంగా పలు వురు ఉపాధ్యాయులు, సాహితీ వేత్తలు నరేందర్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

రైస్ మిల్లులో భారీ అగ్ని ప్రమాదం

20 వేల టన్నుల ధాన్యం దగ్ధం



రైస్ మిల్లులో ఎగిసిపడుతున్న మంటలు

మేడిపల్లి/భీమారం, ఏప్రిల్ 14: మండలంలోని దేశాయిపేట గ్రా మంలో గల విఘ్నేశ్వర పారాబా యిల్ రైస్ మిల్లులో ఆదివారం తెల్ల వారుజామున భారీ అగ్ని ప్రమా దం చోటు చేసుకుంది. ఈ ప్రమా దంలో 20 వేల టన్నుల వరకు ధా న్యం, 20 వేల వరకు ఖాళీ గోనె సంచులు కాలిపోయాయి. ఈ ప్ర మాదంలో సుమారు రూ.4 కోట్ల 40 లక్షల వరకు ఆస్తి నష్టం సంభవించి నట్లు తెలిసింది. అగ్నిమాపక సిబ్బం ది చేరుకుని మంటలను ఆర్పివేశారు. సంఘటనా స్థలానికి సివిల్ సప్లై అధి కారులు, పోలీసులు చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. ప్రభుత్వ విప్, వేముల వాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గ ల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఘటన స్థాలానికి చేరుకొని కేసు న మెదు చేసి దర్యాప్తు చేస్తున్నమని ఎస్సై శ్యాం రాజ్ తెలిపారు.

ఉచిత కంటి శస్త్ర చికిత్స శిబిరం

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 14 : జిల్లా కేంద్రంలోని పావని కంటి ఆసుపత్రిలో ఆదివారం నేత్ర వైద్యుడు, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శస్త్ర చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల జి ల్లాలోని 15 మంది నిరుపేదలకు శస్త్ర చికిత్సలు నిర్వహించి ఉచితంగా అద్దా లు, మందులు అందజేశారు.

అనంతరం రోగులకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యుడు విజయ్ తదితరులు ఉన్నారు.

పదవుల కోసం కాదు..వర్గీకరణ కోసం ఆరాటం

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ



మాట్లాడుతున్న మంద కృష్ణ మాదిగ

కోరుట్ల, ఏప్రిల్ 14 : తనది పదవుల కోసం పోరాటం కాదని ఎస్సీ వర్గీకరణ కోసం ఆరాటమని, కేంద్రంలో మరోమారు నరేంద్ర మోది ప్రభుత్వం ఏర్పడితే ఎస్సీ వర్గీకరణ సాధ్యమని ఎమ్మార్పీఎస్ వ్యవ స్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అభిప్రాయ పడ్డారు. ఆదివా రం పట్టణంలోని కింగ్ గార్డెన్‌లో జరిగిని నిజామాబాదు పార్లమెం టరీ ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సన్నాహ సమావేశంలో మంద కృష్ణమాదిగ హజరయ్యారు. సందర్భంగా పట్టణంలో ద్విచక్ర వాహన ర్యాలీని నిర్వహించారు. గార్డెన్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ మాట్లాడారు. జాతీయ ఉద్యమాన్ని అడ్డం పెట్టుకొని ప దవుల కోసం పాకులాడడం కాదని ఏబీసీడీ వర్గీకరణే తనకు ముఖ్య మన్నారు. గత ప్రభుత్వాలు ఎన్నో మాట తప్పాయని ఇప్పుడు కేం ద్రంలోని బీజేపీ ప్రభుత్వం వర్గీకరణ కోసం కమిటీని ఏర్పాటు చేసిం దన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీల్లో మనను మోసం చేసి ఓట్లు దండుకోవాలని చూస్తున్నాయిని వారి ప్రయత్నాలకు అడ్డుకట్టు వేసి బీజేపీకి ఓటు వేయాలని అన్నారు. తనమీద విశ్వాసంతో బీజేపీ మద్దతు పలుకాలన్నారు. వర్గీకరణ ఏర్పడితే మన పిల్లలకు ఉచిత విద్యా అందుతుందని నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని అన్నారు. బీజేపీ నిజామాబాదు పార్లమెంట్ అభ్యర్థి అర్వింద్‌ను బలపరిచి న రేంద్ర మోదిని ప్రదాన మంత్రి అయ్యే విధంగా పని చేయాలని పి లుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు చెటుపల్లి లక్ష్మణ్, బాబు, శ్రీనివాస్, నర్సయ్య పాల్గొన్నారు.

ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్

● ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ● జగిత్యాలలో ఘనంగా అంబేద్కర్ జయంతి



నివాళులు అర్పిస్తున్న ప్రభుత్వ విప్, కాంగ్రెస్ నాయకులు



కలెక్టర్‌కు కేక్ ఇస్తున్న నాయకులు



నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే, ఇతరులు

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 14: ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబే ద్కర్ అని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో ఆదివారం కాంగ్రెస్ పా ర్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. విప్ హాజరై అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అ ర్పించారు. అంబేద్కర్ పోరాటం, ఆలోచనా విధానం నిరుపేదల అభి వృద్ధికి బాటలు వేసిందన్నారు. రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుప రి చిన నిబంధనల తోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు గిరి నాగభూషణం, పీసీసీ కార్య దర్శి బండ శంకర్, మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఉన్నా రు. అలాగే జిల్లా కేంద్రంలోని తహ సీల్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి, 11వ వార్డులో ఉన్న విగ్రహాలకు ఎమ్మెల్యే సంజయ్ కు మార్, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, అదనపు కలెక్టర్ రాంబాబు, బీ జేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి, బీజేపీ జిల్లా అధ్యక్షు డు సత్యనారాయణరావు, మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతితో పాటు పలువురు పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ ఆధ్వ ర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ రాంబాబు, అదనపు ఎస్పీ వినోద్ కుమార్, షేడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి రాజ్ కుమార్, ఈడీ లక్ష్మి నారాయణ, వివిధ శాఖల అధికారులు, దళిత సంఘాల నాయ కులు, న్యాయవాదులు, ఉపాధ్యా యులు, విద్యార్థులుచ మహిళలు ఉన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అదనపు ఎస్పీ వినోద్ కుమార్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వేణు, ఆర్ ఎస్సైలు కృష్ణ, మల్లేష్ ఉన్నారు. అలాగే జడ్పీ కార్యాలయంలో అంబే ద్కర్ చిత్ర పటానికి చైర్ పర్సన్ దావ వసంత పూల మాల వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. జడ్పీ సీఈవో రఘువరణ్ ఉన్నారు. అలాగే భారత్ సురక్షా సమితి, విద్యుత్ ఉద్యోగుల, బీసీ సంక్షేమ సంఘం, సీనియర్ సిటిజన్, పోలాస వ్యవసాయ పరిశోధనా స్థానం లో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు.

జగిత్యాల: జిల్లా కేంద్రంలోని పెన్షనర్ కార్యాలయంతోపాటుగా, రి టైర్డ్ ఉద్యోగుల సంఘం, తహసీల్ చౌరస్తా, మినీ స్టేడియంలో వాక ర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ జయంతి వేడు కలను ఆయా సంఘాల నాయకులు, అంబేద్క ర్‌సంఘాల నాయకు లు, మాలమహానాడుసంఘం, ఎంఆర్‌పీఎస్ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సం దర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అ ర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని చౌరస్తా వద్ద అంబేద్కర్ చిత్రపటానికి కలెక్టర్ షేక్ యా స్మిన్ బాషా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



నివాళులు అర్పిస్తున్న జడ్పీచైర్‌పర్సన్ వసంత

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

జమ్మికుంట రూరల్, ఏప్రిల్ 14: జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను ఆదివారం పోలీస్‌లు పట్టుకున్నారు. పోతిరెడ్డిపల్లి మానేరు వాగు నుంచి ఇసుక తీసుకు వస్తున్నట్లు గుర్తించి ట్రాక్టర్ డ్రైవర్ జన అరవింద్‌పై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ వరంగంటి రవి తెలిపారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చట్టారీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

వృద్ధుడి అదృశ్యం

జమ్మికుంట, ఏప్రిల్ 14: జమ్మికుంట మండలం పెద్దంపల్లి గ్రామానికి చెందిన గాజుల పరుశురాములు (70) అనే వృద్ధుడు అదృశ్యం అయినట్లు ఆదివారం పోలీస్‌లు తెలిపారు. గత నెల 28న ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన తన తండ్రి ఆచూకీ తెలియడం లేదని కుమారుడు మల్లయ్య పోలీస్‌లకు ఫిర్యాదు చేశారు.

గతంలో కూడా ఇదే విధంగా ఇంట్లో నుంచి వెళ్లిపోయి మళ్లీ నాలుగైదు రోజులకు తిరిగి వచ్చినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కుమారుడు మల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ వరంగంటి రవి తెలిపారు.

అప్పుల బాధతో ఆత్మహత్య

కోనరావుపేట, ఏప్రిల్ 14: కోనరావుపేట మండలం బావుసాయిపేటకు చెందిన ముష్కం లక్ష్మీరాజం (60) అప్పుల బాధతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ముష్కం లక్ష్మీరాజం అస్తమాతో బాధపడుతున్నాడు. రెండేళ్ల క్రితం అస్తమాకు సంబంధించిన ఆపరేషన్ చేయగా నాలుగు లక్షల వరకు ఖర్చయ్యింది. ఆరోగ్యం పూర్తిగా కుదుట పడలేదు. ఆసుపత్రి కోసం చేసిన అప్పులు తీర్చలేక, ఆరోగ్యం సహకరించక మనోవేదన గురై ఆదివారం ఉదయం ఇంట్లో నుంచి బయటకు వెళ్లి బావుసాయిపేట గ్రామ శివారులోని మర్రిచెట్టుకు ఉరేసుకున్నాడు. అటుగా వెళ్లిన గ్రామస్థులు వెంకటేశం కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. లక్ష్మీరాజం భార్య రామవ్వ ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వృద్ధురాలి ఆత్మహత్య


భూక్య పంతులి

వీర్నపల్లి, ఏప్రిల్ 14: కుటుంబ కలహాలతో ఉరేసుకొని వృద్ధురాలు ఆత్మహత్య చేసుకున్న ఘటన వీర్నపల్లి మండలం మద్దిమల్ల తండా గ్రామం లో శనివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన భూక్య పంతులి (65) భర్త సీతారాం అప్పుల బాధతో ప్రతిరోజు తాగుతూ గొడవకు దిగేవాడు. శనివారం రాత్రి తన భర్త తాగి గొడవ పడడంతో జీవితంపై విరక్తి చెంది ఇంటి ముందు చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఆదివారం ఉదయం చెట్టుకు ఉరేసుకున్న పంతులిని చూసి స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై రమేష్ సంఘటన స్థలానికి చేరుకొని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మృతురాలికి భర్త సీతా రాం, కుమారులు రాములు నాయక్, భీమా నాయక్ ఉన్నారు.

కళాశాలలో చోరీ

మల్యాల, ఏప్రిల్ 14: మల్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దొంగ తనం జరిగింది. కళాశాలలోని ప్రిన్సిపాల్ గది, ఎగ్జామినేషన్ గది తాళాలు పగులగొట్టి అందులోని మానిటర్, సీపీయూలోని హార్డ్‌డిస్క్‌ను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. ఈ నెల 11న కళాశాలకు తాళం వేయగా ఆదివారం అటెండర్ మునుగూరి రాకేష్ తాళాలు తీయడానికి రాగ దొంగ తనం జరిగినట్లు గుర్తించి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై అబ్దుల్ రహీం తెలిపారు.

రాజన్న క్షేత్రంలో భక్తుల సందడి


క్యూలైన్లో బారులు తీరిన భక్తులు


కోడె మొక్కు చెల్లించుకుంటున్న భక్తులు

వేములవాడ, ఏప్రిల్ 14: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు తొలుత ఆలయ కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించి, ధర్మగుండంలో పవిత్ర స్నానాలు ఆచరించారు. అనంతరం సర్వదర్శనం, ప్రత్యేక దర్శనం క్యూలైన్ల మీదుగా ఆలయంలోకి ప్రవేశించి తమ ఇష్ట దైవమైన శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకుని తరించారు. కళాభవన్‌లో శ్రీ స్వామివారి నిత్య కల్యాణం, సత్యనారాయణ వ్రతం, బాలాత్రిపుర సుందరి దేవి ఆలయంలో కుంకుమ పూజ తదితర ఆర్జిత సేవలలో పాల్గొన్నారు. శ్రీ స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడెమొక్కును పెద్ద సంఖ్యలో భక్తులు చెల్లించుకున్నారు. అనుబంధాలయమైన బద్దిపోచమ్మ దేవాలయం, శ్రీ భీమేశ్వరాలయం సైతం భక్తులతో కిక్కిరిసి పోయాయి. పెద్దసంఖ్యలో భక్తులు బద్దిపోచమ్మవారిని దర్శించుకుని బోనం మొక్కు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు.

నెమలి వాహనంపై స్వామివార్ల విహారం

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర క్షేత్రంలో శ్రీపార్వతీ రాజరాజేశ్వరస్వామి, శ్రీ లక్ష్మీ అనంతపద్మనాభస్వామివారలు నెమలి వాహనంపై విహరించారు. శ్రీ రాజరాజేశ్వరస్వామి వారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రీరామ నవరాత్రి ఉత్సవాల కార్యక్రమాలలో భాగంగా ఆదివారం ఉదయం శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి, శ్రీ సీతారామచంద్ర స్వామి వారలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీ అనంత పద్మనాభస్వామివారల ఉత్సవ విగ్రహాలను నెమలి వాహనంపై ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పట్టణ వీధుల మీదుగా శోభాయాత్ర నిర్వహించారు.

రేషన్ బియ్యం పట్టివేత


పట్టుకున్న రేషన్ బియ్యం

మంథని, ఏప్రిల్ 14: పట్టణ శివారులోని ఆర్టీసీ బస్సు డిపో చౌరస్తా సమీపంలో ఆటో ట్రాలీలో అక్రమంగా తరలిస్తున్న దాదాపు 40 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని ఆదివారం పట్టుకున్నారు. రేషన్ షాపుల ద్వారా సేకరిం చిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా డిపో సమీపంలో మంథనికి చెందిన పలువురు పట్టుకొని పోలీసులకు సమాచారం అందించారు. సంచుల్లో టీఎస్ 02 యూబీ 2032 అనే అశోక లేలాండ్ ఆటో ట్రాలీలో దాదాపు 40 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా పట్టుకున్నారు. రేషన్ డీలర్ల నుంచి సేకరించిన ఈ బియ్యాన్ని పార్వతి బ్యారేజీ మీదుగా జైపూర్, చెన్నూరు మండలాల నుంచి సరిహద్దుల్లో ఉన్న మహారాష్ట్రలోని సిరోంచ ప్రాంతానికి తరలించి అధిక ధరలకు కొందరు స్మగ్లర్లు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. పేదలకు ప్రభుత్వం ద్వారా సరఫరా అవుతున్న రేషన్ బియ్యాన్ని కొంత మంది అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

రైలు కింద పడి యువకుడి ఆత్మహత్య

అంతర్గాం, ఏప్రిల్ 14: రామగుండం - పెద్దంపేట రైల్వే స్టేషన్ల మధ్య గురుకుల పాఠశాల సమీపంలో ఎగువ వైపు పట్టాలపై ఆదివారం గుర్తు తెలియని రైలు కింద పడి రామగుండం పట్టంలోని భీమయ్య కాలనీకి చెందిన దండుగుల అంజి(29) అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. జీఆర్‌పీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడు అంజి ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కుటుంబ సమస్యల కారణంగా రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. సంఘటన స్థలాన్ని సందర్శించిన జీఆర్‌పీ హెడ్ కానిస్టేబుల్ తిరుపతి, మృతుని భార్య లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

వృద్ధుడి ఆత్మహత్య

మానకొండూర్, ఏప్రిల్ 14: అనారోగ్యంతో బాధపడుతూ ఓ వృద్ధుడు ఆదివారం వ్యవసాయ బావిలో పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానిక సీఐ రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన రామగిరి లింగయ్య (85) అనే వృద్ధుడు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతుండేవాడు. ఉదయం ఇంటి నుంచి వెళ్లి సమీపంలోని వ్యవసాయ బావిలో దూకి మృతి చెందాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటికి తీసారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

తాటి చెట్టు పైనుంచి పడి ఒకరి మృతి

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 13: ఎల్లారెడ్డిపేట మండలం తిమ్మాపూర్‌కు చెందిన బీమారి దేవయ్య(55) ఆదివారం తాటి ముంజలు కోసేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుంచి కింద పడి మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం మేరకు.. దేవయ్య గ్రామంలో వ్యవసాయం చేసుకుంటున్నాడు. ఆదివారం ఉదయం గ్రామ శివారులోని మైసమ్మ చెరువు ప్రాంతంలోని తాటి ముంజలు కోసేందుకు వెళ్లాడు. తాటి చెట్టు పైనుంచి ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడడంతో అక్కడికక్కడే చనిపోయాడు. పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకున్నారు.

కాల్పుల కేసులో నిందితుడి అరెస్ట్

● తపంచా, ఆరు బుల్లెట్లు స్వాధీనం ● వివరాలు వెల్లడించిన ఏసీపీ గజ్జి కృష్ణ


సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ


స్వాధీనపర్చుకున్న తపంచా, బుల్లెట్లు

పెద్దపల్లిటౌన్, ఏప్రిల్ 14: రెండు కుటుంబాల మధ్య భూతగాదాలు హత్యాయత్నానికి దారితీశాయి. తపంచాతో కాల్పులకు పాల్పడ్డ నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి వివరాలను ఏసీపీ గజ్జి కృష్ణ తన కార్యాలయంలో ఆదివారం వెల్లడించారు. పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం గంగారం అనుబంధ గ్రామం ఊషన్నపల్లి గ్రామానికి చెందిన ముస్కు మల్లారెడ్డి కుటుంబానికి, ముస్కు రామయ్య కుటుంబానికి కొన్నేళ్లుగా పెద్దంపేట్ గ్రామశివారులోగల 5 ఎకరాల వ్యవసాయ భూమి గురించి వీరి మధ్య వివాదం నడుస్తోంది. దీనిపై మల్లారెడ్డి కుటుంబం 2017లో కోర్టును ఆశ్రయించగా అనుకూలంగా తీర్పు వచ్చింది. దీంతో మల్లారెడ్డిపై కక్ష పెంచుకున్న రామయ్య భూమి దక్కించుకోవడానికి అతడిని హత్య చేయాలని నిర్ణయించుకున్నాడు. 2018లో కాల్వశ్రీరాంపూర్ మండలం కొదురుపాక వద్ద గల ఇటుక బట్టిలో రామయ్య పనిచేస్తున్న క్రమంలో ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన కార్మికులతో పరిచయం ఏర్పడింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఆగ్రాలో తుపాకులు దొరుకుతాయని తెలుసుకున్న రామయ్య మూడుసార్లు యూపీకి వెళ్లి ప్రయత్నించినా లభించలేదు. ఈ ఏడాది ఫిబ్రవరి 20న రామయ్య ఆగ్రాకు వెళ్లి ముప్పై వేలకు గుర్తుతెలియని వ్యక్తి వద్ద తపంచా, ఆరు తూటాలు కొనుగోలు చేశాడు. మార్చి 29న ఉదయం మల్లారెడ్డి తన మొక్కజొన్న చేనులో నీరు పెడుతుండగా రామయ్య తపంచాతో కాల్పులు జరుపగా గురి తప్పింది. మల్లారెడ్డి కేకలు వేయడంతో రామయ్య అక్కడి నుంచి పారిపోయాడు. ఈ సంఘటనపై మల్లారెడ్డి ఫిర్యాదు మేరకు కాల్వశ్రీరాంపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని నింతుడి కోసం గాలింపు చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న రామయ్య భయపడి కరీంనగర్, మహారాష్ట్రలోని పలుచోట్ల బంధువుల ఇళ్లలో తలదాచుకున్నాడు. ఈనెల 14 ఉదయం డబ్బుల కోసం ఊషన్నపల్లికి వచ్చిన రామయ్య తన మేనకోడలు సంగీత వద్ద ఉన్నట్లు సమాచారం అందుకున్న కాల్వశ్రీరాంపూర్ ఎస్సై ఓంకార్‌యాదవ్ రామయ్య అదుపులోకి తీసుకున్నాడు. తపంచా కోసం విచారించగా తన ఇంటి పక్క భూమిలో పాతిపెట్టినట్లు తెలిపాడు. తపంచా, తూటాలను స్వాధీనం చేసుకొని నిందితుడు రామయ్యను అరెస్ట్ చేసినట్లు ఏసీపీ వివరించారు. ఈ కేసును ఛేదించిన సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, కాల్వశ్రీరాంపూర్ ఎస్సై ఓంకార్‌యాదవ్, ఏఎస్సై తిరుపతి, కానిస్టేబుల్ రాజేందర్, అశోక్‌తో పాటు సిబ్బందిని ఏసీపీ అభినందించారు. ఈ సమావేశంలో సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, కాల్వశ్రీరాంపూర్ ఎస్సై ఓంకార్ యాదవ్, పెద్దపల్లి ఎస్సై లక్ష్మణ్‌రావు, కాల్వశ్రీరాంపూర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వడ్డీ వ్యాపారుల ఇళ్లలో పోలీసుల దాడులు

- కిలోన్నర బంగారం, ఏడు లక్షల నగదు స్వాధీనం


సొమ్మును స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

మెట్‌పల్లి, ఏప్రిల్, 14 : మెట్‌పల్లి పట్టణంలోని వడ్డీ వ్యాపారస్థుల ఇండ్లలో పోలీసులు ఆదివారం కూడా దాడులు నిర్వహించారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా పాన్ బ్రోకర్స్ పేరుతో బంగారాన్ని తాకట్టు పెట్టుకొని అధిక వడ్డీలతో వ్యాపారం చేస్తున్నారని సమాచారం మేరకు దాడులు చేపట్టినట్లు తెలిపారు. పట్టణంలోని కటకం ప్రకాష్, కటకం రమేష్, కటకం శివ, కటకం కార్తీక్ ఇండ్లలో దాడులు నిర్వహించినట్లు ఆదివారం సీఐ నవీన్‌కుమార్, ఎస్సై చిరంజీవి తెలిపారు. శనివారం మధ్యాహ్నం మొదలైన దాడులు అర్ధరాత్రి వరకు కొనసాగించినట్లు వారు వివరించారు. వారి వద్ద నుంచి తాకట్టు పెట్టుకున్న సుమారు రూ. 90లక్షల విలువ గల కిలోన్నర బంగారం, రూ. 7లక్షల నగదును స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసుల అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం అనుమతులకు చట్టపరమైన నిబంధనలకు లోబడి వ్యాపారాలను నిర్వహించాలన్నారు. కటకం బ్రదర్స్ గత సంవత్సరంలో అధిక వడ్డీలకు పాల్పడుతున్నరని ఫిర్యాదుల మేరకు దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశామన్నారు. మళ్లీ కటకం బ్రదర్స్ 2023 ఏప్రిల్ 1వ తేదీ నుంచి నేటి వరకు ఎలాంటి అనుమతులు లేకుండా బంగారం తాకట్టు పెట్టుకొని అధిక వడ్డీలకు పాల్పడ్డారని సమాచారం మేరకు దాడులు నిర్వహించామన్నారు. దాడుల్లో రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ రాజ్‌కుమార్, రికార్డు అసిస్టెంట్ గోరుమంతుల సుధాకర్, అధికారులు, పోలీసి సిబ్బంది పాల్గొన్నారు.

యువకుడి అనుమానాస్పద మృతి


వెంకటేశ్వర్లు (ఫైల్)

ఏసీసీ, ఏప్రిల్ 14: మంచిర్యాల రైల్వేస్టేషన్‌లో గుర్తు తెలియని రైలు ఢీకొని గాయాలపాలైన యువకుడు ఆదివారం మృతిచెందాడు. రైల్వే హెడ్ కానిస్టేబుల్ సంపత్ తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్ జిల్లా సైదాపూర్‌కు చెందిన ఇల్లందుల వెంకటేశ్వర్లు(34) ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. శనివారం మంచిర్యాలలోని బంధువుల ఇంటికి వచ్చి రాత్రి ముఖరాం చౌరస్తాలో స్నేహితున్ని కలుస్తానని చెప్పి బంధువుల ఇంటి నుంచి బయటకు వెళ్లాడన్నారు. మంచిర్యాల రైల్వేస్టేషన్‌లో కాజీపేట నుంచి బల్లార్షా వైపు వెళ్లే గుర్తు తెలియని రైలు ఢీకొని గాయా లపాలయ్యాడన్నారు. మంచిర్యాలలోని ఆసుపత్రిలో చికిత్స అందించిన అనంతరం మెరుగైన చికిత్స కోసం ఆదివారం సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలి స్తుండగా మధ్యాహ్నం మృతిచెందాడన్నారు. మృతునికి భార్య శ్రీలేఖ, కొడుకు, కూతురు ఉన్నారన్నారు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని ఎస్‌ఐ సుధాకర్ ఆదేశాల మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

హుజూరాబాద్, ఏప్రిల్ 14: హుజూరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని దమ్మక్కపేట శివారులోని చెరువుకుంటలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు టౌన్ సీఐ బొల్లం రమేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం దమ్మక్కపేట శివారులోని చెరువుకుంటలో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు దాడులు నిర్వహించామన్నారు. పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ. 4500 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు.

చికిత్స పొందుతూ యువతి మృతి

ఓదెల, ఏప్రిల్ 14: మండలంలోని కొలనూర్‌కు చెందిన కొంగరి స్వప్న (29) చికిత్స పొందుతూ మృతిచెందింది. కుటుంబ సభ్యులు, పొత్కపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొలనూర్ గ్రామానికి చెందిన కొంగరి స్వప్న గత కొంతకాలంగా అందంగా లేనని, పెళ్లి సంబంధాలు కుదరడం లేదని మనోవేదకు గురైంది. ఈ నెల 12వ తేదీన తెల్లవారుజామున పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. గుర్తించిన కుటుంబ సభ్యులు కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌లోని అపోలో ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతిచెందినట్లు తెలిపారు. మృతురాలి తండ్రి రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పొత్కపల్లి ఎస్‌ఐ అశోక్‌రెడ్డి తెలిపారు.

లాటరీ టికెట్లు అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

కోల్‌సిటీ, ఏప్రిల్ 14: గోదావరిఖని కళ్యాణ్‌నగర్‌కు చెందిన కోట సత్యనారాయణ అనే వ్యక్తి గత కొంత కాలంగా కేరళ రాష్ట్రం నుంచి లాటరీ టికెట్లు తీసుకుని వచ్చి అమ్ముతుండగా ఆదివారం వన్‌టౌన్ ఎస్‌ఐ సుగుణాకర్ అరెస్టు చేశారు. కేరళలో రూ.5ల కమీషన్‌తో గోదావరిఖని పట్టణంలో ప్రజలకు లాటరీ టికెట్లు విక్రయిస్తున్నారని, తెలంగాణ లాటరీ టికెట్లపై నిషేధం ఉన్నందున సత్యనారాయణను అరెస్టు చేసినట్లు తెలిపారు.

మద్యం పట్టివేత

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 14: ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లిలోని జక్కుల శ్రీనివాస్ ఇంటిలో అక్రమంగా నిల్వ చేసిన రూ.2వేల విలువైన మద్యం సీసాలను శనివారం రాత్రి స్వాధీనపర్చుకున్నామని ఎస్‌ఐ రమాకాంత్ తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో శ్రీనివాస్ తన ఇంటిలో మద్యం సీసాలను నిల్వ చేశాడనే సమాచారంతో దాడులు నిర్వహించామని పేర్కొన్నారు. మద్యం సీసాలను స్వాధీన పర్చుకుని శ్రీనివాస్‌పై కేసు నమోదు చేశామని ఎస్‌ఐ రమాకాంత్ వివరించారు.

● శంకరపట్నం: మండలంలోని మొలంగూర్ వైన్స్‌లో బెల్ట్‌షాప్ నిర్వాహకుడు మద్యం కొనుగోలు చేసి తీసుకెళ్తుండగా ఆదివారం పట్టుకున్నట్లు ఎస్‌ఐ పాకాల లక్ష్మారెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. కన్నాపూర్‌కు చెందిన పోలు శ్రీకాంత్ అక్రమంగా బెల్ట్ షాపు నడుపుటకు రూ.13,090 విలువ గల మద్యాన్ని మొలంగూర్ వైన్స్‌లో కొనుగోలు చేసి తీసుకెళ్తుండగా పట్టుకున్నామన్నారు. మద్యం స్వాధీనం చేసుకొని శ్రీకాంత్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

కాంగ్రెస్‌ను భూస్థాపితం చేయాలి

●ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ


సమావేశంలో మాట్లాడుతున్న మంద కృష్ణమాదిగ

సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 14: మాదిగల ద్రోహి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మాదిగలను అవమానించిన కాంగ్రెస్‌ను పార్లమెంట్ ఎన్నికల్లో భూస్థాపితం చేయాలని, బీజేపీని గెలిపించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జిల్లా స్థాయి ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో ఎస్సీలకు ఎంపీ అభ్యర్థులుగా మూడు సీట్లు ఉంటే అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు కాంగ్రెస్ ఒక్క సీటు కూడా ఇవ్వకుండా ద్రోహం చేసిందన్నారు. దళితుల్లో 20 శాతం ఉన్న మాలలకు రెండు సీట్లు, ఊరుకొక్క కుటుంబం ఉండే బైండ్ల కులానికి ఒక సీటు ఇచ్చారన్నారు. దళితుల్లో 75 శాతం ఉండే మాదిగలకు ఒక్క సీటు కూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఐదు శాతం జనాభా ఉన్న రెడ్డి కులానికి రేవంత్‌రెడ్డి ఆరు సీట్లను కేటాయించుకున్నారన్నారు. మాదిగల మద్దతుతోనే ఈ స్థాయికి ఎదిగానంటూ అనేక వేదికలపైన చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాదిగలకు ఎన్నికల్లో అవకాశం ఇవ్వకుండా అవమానించారన్నారు. మాదిగలకు ద్రోహం చేసిన పార్టీలను గతంలో భూస్థాపితం చేశామని, అదే గతి రేపు కాంగ్రెస్ పార్టీకి పడుతుందని హెచ్చరించారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించడం కోసం మాదిగలంతా ఏకం కావాలన్నారు. ఒక్క సీటు కూడా కేటాయించని కాంగ్రెస్ పార్టీని ఓడించాలని, బీజేపీని గెలిపించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎఆర్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి వెంకటస్వామి, కరీంనగర్ అధ్యక్షుడు బెజ్జంకి అనిల్, జిల్లా అధ్యక్షుడు ఖానాపురం లక్ష్మణ్, సిరిసిల్ల కన్వీనర్ ఎలగందుల భిక్షపతి, రాష్ట్ర నాయకులు ఆవు నూరి ప్రభాకర్, గుండా థామస్, గుండ్రెడ్డి రాజు, బొల్లారం చంద్రమౌళి, నేరెళ్ల శ్రీనివాస్, బేస్ కుమార్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్



ధర్మపురిలో నివాళులు అర్పిస్తున్న ప్రభుత్వ విప్



అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న డాక్టర్ సంజయ్



మెట్‌పల్లిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న విద్యాసాగర్‌రావు



జగిత్యాల రూరల్ మండలం తిప్పన్నపేటలో..



భీమారంలో..



కోరుట్లలో నివాళులు అర్పిస్తున్న జువ్వాడి నర్సింగరావు

ధర్మపురి, ఏప్రిల్ 14: డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ధర్మపురిలో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జాతీయ రహదారి వద్ద గల విగ్రహానికి ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ప్రజా ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అడ్లూరి ప్రసంగిస్తూ పేద దళితుల అభ్యున్నతి కోసం పోరాడిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. స్థానిక గాంధీచౌక్, ప్రభుత్వ కార్యాలయాల్లో, మండలంలోని పలు గ్రామాల్లో కూడ ఘనంగా నిర్వహించారు. డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్యమ్మ, ఎంపీపీ చిట్టిబాబు, జడ్పీటీసీ అరుణ, బుగ్గారం జడ్పీటీసీ బాదినేని రాజేందర్, అంబేద్కర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు చిలుముల లక్ష్మణ్, టీపీసీసీ సభ్యులు దినేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నాగలక్ష్మి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాజేష్, రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధాకర్, ఏఎంసీ మాజీ చైర్మన్ రాజేష్‌కు మార్ పాల్గొన్నారు.

రాయికల్: రాయికల్ పట్టణంతో పాటు మండలంలోని ఇటిక్యాల, రామాజీపేట, ధర్మాజీపేట గ్రామాల్లో ఆదివారం అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఇటిక్యాల గ్రామ పంచాయతీ, అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు నీరటి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ మహిపతి రెడ్డి, గ్రామ సేవా సమితి అధ్యక్షుడు కంటె విష్ణు, మాజీ ఎంపీపీ గంగారెడ్డి, మాజీ సర్పంచులు సామల లావణ్య, వేణు పాల్గొన్నారు. రామాజీపేట గ్రామంలో అంబేద్కర్ యువ సేన యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా భారతి బ్లడ్ బ్యాంక్ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. సోషల్ మీడియా వర్కర్ మహ్మద్ ముస్తాక్ అహ్మద్, అధ్యక్షుడు భరత్ రాజ్, ఉపాధ్యక్షుడు సుధాకర్ పాల్గొన్నారు. మండలంలోని ధర్మాజీపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాలను ప్రారంభించారు. బీజేపీ దళిత మోర్చా మండల అధ్యక్షుడు మ్యాకల రమేష్, వెంకటేష్, హరీష్, గంగారెడ్డి, రఘు, అభినగరాజ్, రాజు పాల్గొన్నారు.

జగిత్యాలరూరల్: జగిత్యాల అర్బన్, రూరల్ మండలాల్లోని పలు గ్రామాల్లో ఆదివారం అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జగిత్యాల మండల ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం ఓదెల గంగాధర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. మాలసంఘ రాష్ట్ర జనరల్ సెక్రటరీ చింతకుంట్ల గంగాధర్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు చిత్తారి ప్రభాకర్, అంబేద్కర్ సంఘ మాజీ అధ్యక్షుడు నీరటి వెంకటేష్, లక్ష్మీనర్సయ్య, రమేష్, గంగాధర్ పాల్గొన్నారు.

●అంబేద్కర్ ఆశయసాధన కోసం మాజీ సీఎం కేసీఆర్ కృషి చేశారని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతి ఉత్సవా లను జగిత్యాల రూరల్ మండలం తక్కళ్లపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై నివాళులు అర్పించారు.



మెట్‌పల్లి మండలం మేడిపల్లిలో అంబేద్కర్ విగ్రహ దాతలకు మెమొంటో అందజేస్తున్న ఎమ్మెల్యే సంజయ్

కోరుట్ల: అంబేద్కర్ అశయ సాధనకు కృషి చేయాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అన్నారు. ఆదివారం కోరుట్ల మున్సిపల్ పాలకవర్గం, అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్నికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య - అనిల్ కలిసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లాడారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జు జువ్వాడి నర్సింగరావు, సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు, ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ పెట బాస్కర్, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి మానుక ప్రవీన్ కుమార్‌లతో పాటు వివిధ కుల, యువజన సంఘ నేతలు నివాళ్లను అర్పించారు. మున్సిపల్ కమీషనర్ తిరుపతి, వైస్ చైర్మెన్ పవన్ పాల్గొన్నారు.

●జై భీం యూత్ ఆధ్వర్యంలో పట్టణంలో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. యూత్ సభ్యులు ద్విచక్ర వాహన ర్యాలీని నిర్వహించారు. పట్టణంలోని ర్యాలీ అంబేద్కర్ నగర్ నుంచి జాతీయ రహదారిపై డైమండ్, కార్గిల్, నంది చౌరస్తాల మీదిగా కొత్త బస్టాండ్ వరకు సాగింది. జై భీం యూత్ సభ్యులు పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్ : మండలంలోని అన్ని గ్రామాలలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. మాదాపూర్ గ్రామంలో జడ్పీటీసీ సభ్యురాలు దారి శెట్టి లావణ్య-రాజేష్, ఎంపీపీ తోట నారాయణ ఆధ్వర్యంలో వెంకటాపూర్‌లో వేడుకలను నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, సింగిల్ విండో చైర్మన్లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

మెట్‌పల్లి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనలో కలిసి నడువాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అంబేద్కర్ జంయతి సందర్భంగా పట్టణంలోని ఆయన విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు జువ్వాడి నర్సింగరావు, కొమిరెడ్డి కరంచంద్, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, బీజేపీ పట్టణాధ్యక్షుడు బోడ్ల రమేష్, మున్సిపల్ రాణవేని సుజాత-సత్యనారాయణ నివాళులర్పించారు.

కథలాపూర్ : కథలాపూర్‌తో పాటు పలు గ్రామాల్లోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రపంచ మేధావిగా తనకంటూ గుర్తింపు సాధించిన గొప్ప యోధుడు అంబేద్కర్ అని కొనియాడారు. మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



మల్యాలలో అంబేద్కర్‌కు నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మల్యాల: మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో బ్లాక్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని కొనియాడారు. జడ్పీటీసీ కొండపల్కుల రామ్మోహన్‌రావు, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ మ్యాక లక్ష్మన్, సింగిల్ విండో చైర్మన్ అయిల్నేని సాగర్‌రావు, దొంగ ఆనందరెడ్డి, ఆదిరెడ్డి, అంబేద్కర్ సంఘ నాయకులు పాల్గొన్నారు.

భీమారం: భీమారం మండల కేంద్రంతో పాటు మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో ఆదివారం బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ సంఘం నాయకులు నరేష్, వెంకటేష్, ఎంపీటీసీ అర్జున్ పాల్గొన్నారు.

బీర్‌పూర్: మండలంలో ఆదివారం అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఇందిరానగర్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద, తుంగూర్ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో పలువురు నివాళులు అర్పించారు. ఎంపీపీ మసర్తి రమేష్, జెడ్పీటీసీ పాత పద్మ రమేష్, ఎస్సై గౌతమ్ పవ ర్, ఎంపీటీసీలు మల్లీశ్వరి తిరుపతి, గొర్ల సృజన సుశీన్ పాల్గొన్నారు.

మల్లాపూర్: మండలంలోని గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను నాయకులు, యువజన సంఘాల ఘనంగా జరిపారు. ఆదివారం మండలంలోని మొగిలి పేట గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు కల్వకుంట్ల సుజిత్‌రావు, జువ్వాడి నర్సింగరావు, జలపతిరెడ్డి పాల్గొని పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.

మెట్‌పల్లి రూరల్ : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వల్లే అన్ని వర్గాల పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందు తున్నాయని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మండలంలోని మేడిపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని జయంతి సందర్భంగా ఆవిష్కరించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో అబేంద్కర్ విగ్రహం ఏర్పాటుకు సహకరించిన దంపతులకు మెమొంటోలను అందజేసి శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మారు సాయిరెడ్డి, మాజీ సర్పంచ పీసు తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ గుండెల నగేష్, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గొల్లపల్లి : బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను గొల్లపల్లి మండలంలో దళిత, బహుజన సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. అన్ని గ్రామాల్లో ఘన నివాళులర్పించారు. పలు గ్రామాల్లో దళిత సంఘాల ఆధ్వర్యంలో నీలి రంగు జెండాలు, కండువాలు ధరించి బైక్ ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించుకున్నారు. గోవిందుపల్లె, అగ్గిమల్ల గ్రామాల్లో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సతీమణి అడ్లూరి కాంతాకుమారి పాల్గొని ఘన నివాళులిర్పించారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రశేఖర్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు నిశాంత్ రెడ్డి, వైస్ ఎంపీపీ సత్తయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్లు హన్మాండ్లు, లింగారెడ్డి పాల్గొన్నారు.

మేడిపల్లి: రాజ్యంగ నిర్మాత డా, బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ పాల్గొన్నారు. రమేష్‌రెడ్డి, యువజన సంఘాల నాయకులు సాల్మన్, మెట్టు దాసు, లాజర్, సాయిరాంగౌడ్, లక్ష్మణ్, శ్యాం, అన్వర్, రాజు, శంకర్, గంగాధర్ పాల్గొన్నారు.

వెల్గటూర్: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనా విధానం అనుసరనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. వెల్గటూర్‌లో అంబేద్కర్ జయంతి ఆదివారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. సంకెనపల్లిలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముల్కాల గంగారాం, ఎంపీపీ లక్ష్మి లింగయ్య, ఎంఈవో భూమయ్య, ఎస్సై ఉమాసాగర్, కొమ్ము రాంబాబు, రాజారెడ్డి, మోకెనపల్లి బాబు, పోషయ్య, ప్రసాద్, నర్సయ్య, శ్రీనివాస్, ఉదయ్, అశోక్‌రావు, రామయ్య పాల్గొన్నారు.

కొడిమ్యాల : భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో చొప్పదండి ఎమ్మెల్యే డా.. మేడిపల్లి సత్యం పాల్గొని నివాళులు అర్పించారు. అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు రాజ్‌కుమార్, రాష్ట్ర నాయకుడు స్వామి, ఉపాధ్యక్షుడు ప్రసాద్, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు కృష్ణారావు, సింగిల్ విండో చైర్మన్ రాజన ర్సింగరావు, టీపీసీసీ సభ్యుడు మహిపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నారాయణగౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెజిడెంట్ జీవన్‌రెడ్డి పాల్గొన్నారు.

పెగడపల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో అం బేద్కర్ జయంతి ఆదివారం నాయకులు, ప్రజలు ఘనంగా నిర్వహించారు. జడ్పీటీసీ కాసుగంటి రాజేందర్‌రావు, నాయకులు శోభరాణి, శ్రీనివాస్, స్వామి ఉన్నారు.



మేడిపల్లిలో నివాళులు అర్పిస్తున్న ఆది శ్రీనివాస్



కథలాపూర్‌లో..



రాయికల్ మండలం ధర్మాజీపేటలో



అగ్గిమల్లలో అంబేద్కర్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న కాంతాకుమారి

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కోరుట్ల, ఏప్రిల్ 14 : పట్టణంలోని శివనంది పాఠశాలలో 1995-96 సంవత్సరంలో 10వ తరగతి విద్యను అభ్యసించిన విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనంగా ఏర్పడ్డారు. పట్టణంలోని కళ్యాణ భవనంలో విద్యార్థులు అపూర్వ సమ్మేళనంగా ఏర్పిడి పాత జ్ఞాపకాలను నెవరవేసుకున్నారు. విద్యార్థులు చేస్తున్న వ్యాపార, ఉద్యోగ వివరాలను సేకరించుకున్నారు. సామాజిక కార్యక్రమంలో పాల్గొనన్నుట్లు ప్రకటించారు. వారికి విద్యా బోధనలు చేసిన ఉపాధ్యాయులను సన్మానించి ఆశీలను తీసుకున్నారు.

'కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి'

కోరుట్ల, ఏప్రిల్ 14 : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వంను వచ్చే పార్లమెంట్ ఎన్నికలో గద్దె దిపాలని వామ పక్ష నేతలు పిలుపు నిచ్చారు. ఆదివారం పట్టణంలోని సి. ప్రభాకర్ భవనంలో సీపీఐ, సీపీఐ(ఎం), సీపీఐ(ఎంఎల్) ఆధ్వర్యంలో పార్లమెంట్ సన్నాహక సదస్సులో భాగంగా భారత్ బచావో కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థులను ఓడించాలన్నారు. ఇండియా కూటమికి మద్దతు పలికి వారి తరుపున పోటీ చేస్తున్న అభ్యర్థుల గెలిపించాలన్నారు. బీజేపీని ఓడించి రాజ్యాంగాన్ని కాపాడా లని పిలువు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వామపక్ష రాష్ట్ర నాయకులు అబ్బాస్ బాబు, చలపతి రావు, సుతారి రాములు, మక్రం, లేల్లల బాలకృష్ణ, శివ సాయి రెడ్డి, సమీర్, ఎన్నం రాధ, హనుమంతు, ఉస్మాన్, కిరణ్, దేవదాస్, వంశీకృష్ణ, అందే రాములు, కంచుం రమేష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

అల్ఫోర్స్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు, చైర్మన్

మల్యాల, ఏప్రిల్ 14: మల్యాల క్రాస్ రోడ్డు వద్ద గల అల్ఫోర్స్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఆదివారం నిర్వహించారు. విద్యార్థులను ఉద్దేశించా విద్యాసంస్థల చైర్మన్ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక విద్య అభ్యసించే నుంచే విషయగ్రహనం పెంపొందించుకోవాలని అన్నారు. విద్యార్థుల కళా ప్రదర్శలను ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్, అధ్యాపకులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్స్, మెడల్స్ అందజేశారు

అయ్యప్ప ఆలయంలో ఘనంగా విషు పూజ

రాయికల్, ఏప్రిల్ 14: రాయికల్ పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో ఆదివారం విషు పూజ కార్యక్రమాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంచారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి మునుగోటి సత్యనారాయణ శర్మ, సీహెచ్ హిమవంతరావు, భరత్ రెడ్డి, సింగని రమేష్, ఎలిగేటి రామకృష్ణ, ఎలగందుల రమేష్, సత్యం, శ్రీనివాస్, శ్రీనివాస్, వాసం రవికాంత్, లింగారెడ్డి, సాయికృష్ణ, నర్సయ్య పాల్గొన్నారు.

అలరించిన విద్యార్థుల వీడ్కోలు సమావేశం

కోరుట్ల, ఏప్రిల్ 14 : పట్టణంలోని లిటిల్ జీనియస్ పాఠశాలలో ఆదివారం జరిగిన వీడ్కోలు సమావేశం ఆహ్వానితులను అలరింపజేశాయి. పట్టణంలోని కటకం సంఘయ్య కళ్యాణ భవనంలో నిర్వహించిన సమావేశంతో ఆ ప్రాంతం సందడిగా మారింది. విద్యార్థులు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు అలరింప జేశాయి. కార్యక్రమానికి మండల విద్యాధికారి నరేశం ముఖ్య అతిధిగా పాల్గొన్ని విద్యార్థులకు విద్య బోధనపై మార్గదర్శకం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాడెంట్ మహదేవ్, మదర్స్ కమిటి అధ్యక్షురాలు డాక్టర్ సునిత, కమిటి కార్యదర్శి నందిని, మాస్ట్రో కళాశాల కరస్పాడెంట్ ఆకుల రాజేష్, డైరెక్టర్ కొత్త రాజు, ప్రిన్సిపల్స్ రాధాకృష్ణ, వినోదలతో పా టు పలువురు పాల్గొన్నారు.

విద్యార్థులు నూతన ఆలోచనలతో ముందుకు సాగాలి..

మెట్‌పల్లి, ఏప్రిల్, 14 : విద్యార్థులు సరికొత్త ఆలోచన విధానాలతో ముందుకు సాగాలని సాహితీ మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కల్వకోట చంద్రప్రకాష్ అన్నారు. ఆదివారం పట్టణంలోని వెంకట్‌రెడ్డి గార్డెన్‌ల్లో వీడ్కోల్ పార్టీ కార్యక్రమాన్ని కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులు నిర్వహించుకున్నారు. అనంతరం విద్యార్థులు చేసిన ఆటపాటలు, నృత్యాలు పలువురిని అలరింపజేశాయి. కళాశాల డైరెక్టర్లు హరిప్రసాద్, సంతోష్, నరేష్, భరత్, రూపేష్, నాగరాజు, అధ్యాపక బృందం ప్రవీణ్, అనిల్, గంగారాం, మాధవి, స్వర్ణలత, అంజలి పాల్గొన్నారు.

సంఘ అభివృద్ధికి కృషి చేయాలి

మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు



ప్రమాణ స్వీకారం చేస్తున్న యువజన సంఘం సభ్యులు

రాయికల్, ఏప్రిల్ 14: సంఘం అభివృద్ధికి నూతన కార్యవర్గం కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు అన్నారు. రాయికల్ పట్టణంలోని మార్కండేయ దేవాలయ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నూతన పద్మశాలి పట్టణ యువజన సంఘం కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షు డు రుద్ర శ్రీనివాస్ హాజరయ్యారు. అధ్యక్షుడిగా సామల్ల సతీష్, ప్రధాన కార్య దర్శిగా ఆడెపు రాజీవ్, ఉపాధ్యక్షులుగా ఎలిగేటి సత్యనారాయణ, సింగని సతీష్, సంయుక్త కార్యదర్శులుగా అనుమల్ల చంద్రతేజ, గంట్యాల ప్రవీణ్‌లతో ఎన్నికల అధికారి తాటిపాముల రాజకిషోర్ ప్రమాణ స్వీకారం చేయించారు. పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు తాటిపాముల విశ్వనాథం, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, కోశాధికారి నర్సయ్య, సత్యనారాయణ, నర్సయ్య, రాము, నరేష్, గోపాల్, వెంకటేష్, పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని స్పందన

మెట్‌పల్లి, ఏప్రిల్, 14 : పట్టణంలోని శ్రీ అనురాధ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఉ చిత వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చినట్లు నిర్వహ కులు తెలిపారు. ఆదివారం పట్టణంలోని శ్రీ అనురాధ ఆసుపత్రిలో ఉచితంగా ప్రజలకు బిపి, షుగర్ పరీక్షలతో పాటు చిన్నారులకు వైద్య పరీక్షలను వైద్యులు చేపట్టారు. రోగులకు వైద్యుల్ చిల్డ్రన్ స్పెషలిస్ట్ డాక్టర్లు శ్రీనాథ్‌గౌడ్, గుండె వైద్య నిపుణులు శ్రావణి, కౌశిక్‌లు ప్రజలకు వైద్య పరీక్షలు చేపట్టారు. అవసరమైన వారికి ఉచితంగా మం దులు అందజేసి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారికి సూచించారు. నిర్వహకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

దేవాలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

కోరుట్ల, ఏప్రిల్ 14 : అయ్యప్ప దేవాలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని అయ్యప్ప జ్ఞాన సరస్వతి సహిత శనీశ్వర దేవాలయ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దేవాలయం వచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కు వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలను జరిపారు. ఈ సందర్భంగా వేదపండితుడు పాలెపు రాంశర్మ మత్రోచ్చారణ మధ్య నూతన కమిటీ ప్రమాణ స్వీకారం జరిగింది. గురు స్వామి, దేవాలయ గౌరవ అధ్యక్షుడు చిద్రాల నారాయణ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా నిమిషకవి నాగరాజు, తులసి కృష్ణ, సహాయ కార్యదర్శులుగా శ్రీరాముల శ్రీనివాస్, కాసు క్రాంతి కుమార్, ప్రచార కార్యదర్శి చలిగంటి వినోద్, సంస్కృతిక కార్యదర్శులుగా గెల్లె శ్రీనివాస్, అరె లక్ష్మినారాయణలతో ప్రమాణ స్వీకారం చేయించారు. దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

●కేరళ రాష్ట్రంలో నిర్వహించు విషు వేడకలలో భాగంగా పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో ఆదివారం వేదపండితుడు పాలెపు రాంశర్మ, వినయ్ శర్మ మత్రోత్సరణ మధ్య విషు పూజ మహోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయంలో అయ్యప్పకు పంచామృత అభిషేకం నిర్వహించి వేడుకలను జరిపారు. ప్రత్యేక పూజలలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌లతో పాటు పలువురు నాయకులు దేవా లయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



అంబటి శ్రీనివాస్‌కు నియమాకం పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే సంజయ్

శాలివాహన సంఘం కార్యవర్గం



నూతన కార్యవర్గం

కొడిమ్యాల, ఏప్రిల్ 14 : మండలంలోని నమిలకొండ గ్రామంలో ఆదివారం శాలివాహన సంఘం నూతన కార్యవర్గాన్ని సంఘం సభ్యులు ఎన్నుకున్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా విలాసాగరం కనుకయ్య, విలాసాగరం రాజయ్యలను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా విలాసాగరం రవి, జాయింట్ సెక్రటరీగా విలాసాగరం శ్రీనివాస్, కోశాధికారిగా విలాసాగరం దేవరాజ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా బద్దెనపెల్లి మాధవ్, ఐలాపురం గణేష్ నియమితులయ్యారు. గౌరవ అధ్యక్షుడిగా విలాసాగరం ఎర్రమల్లయ్యను నియమించారు. అనంతరం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ సంఘం బలోపేతానికి తమ వంతుగా కృషి చేస్తామన్నారు. శాలివాహన సంఘ భవన నిర్మాణానికి కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు రూ. 10 లక్షల చొప్పుననిధులు ఇచ్చేలా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో పాటు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్‌లు కృషి చేయాలని డిమాండ్ చేశారు. సంఘం సభ్యులు ఉన్నారు.

దొనూర్‌లో క్షేత్ర ప్రదర్శన

ధర్మపురి, ఏప్రిల్ 14: ధర్మపురి మండలంలోని దొనూర్ గ్రామంలో జీనెక్స్ సీడ్స్ కంపెనీ ఆధ్వర్యంలో చిట్టి పొట్టి అనే సన్న రకంపై ఆదివారం క్షేత్ర ప్రదర్శన నిర్వహిం చారు. కంపెనీ ప్రతినిధులు టీఎస్ఎం రాజశేఖర్ మాట్లా డుతూ చిట్టి పొట్టి సన్న రకం అధిక దిగుబడులు, రోగాలను తట్టుకుంటుందన్నారు. రైతులు పెద్ద ఎత్తున సందర్శించి, మంచి మేలైన సన్న రకం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు టీఎస్ఎం రాజశేఖర్, ఫీల్డు స్టాఫ్ శివ, కరుణాకర్, శ్రీ సత్యనారాయణ ఫర్టిలైజర్స్ డిస్ట్రిబ్యూటర్ కోటగిరి శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

బుగ్గారం, ఏప్రిల్ 14: బుగ్గారం మండల ఎక్స్ రోడ్డు వద్ద మండల కేంద్రానికి చెందిన శ్రీ పద్మజ ప్లంబీగ్, ఎలక్ట్రికల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల సుభాష్, ఉపాధ్యాక్షులు నర్స గౌడ్, పద్మజ ప్లంబీగ్ యాజమని లింగన్న పాల్గొన్నారు.